తెలంగాణ ప్రగతి.. దేశానికే ఆదర్శం

మంత్రి డి.శ్రీధర్ బాబు

రావిర్యాల హార్డ్‌వేర్ పార్కులో అపోలో మైక్రో సిస్టమ్స్(డిఫెన్స్) ఏర్పాటుకు భూమి పూజ చేసిన మంత్రి డి.శ్రీధర్ బాబు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 19: తెలంగాణ ప్రగతి.. దేశానికి ఆదర్శమని ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని రావిర్యాల హార్డ్ వేర్ పార్కులో అపోలో మైక్రో సిస్టమ్స్ (డిఫెన్స్) ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఫ్యాబ్ సిటీలో రిన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంఓయూ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐటీ రంగంలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉన్నదన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి కీలకమన్నారు. ఐటీ ఎగుమతులలో దేశంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఐటీ రంగానికి పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, కాంగ్రెస్ నాయకుడు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు న్యాయం చేయాలి: మంత్రికి వినతి

మేరు కులస్తులకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రిని కలిసి సన్మానించారు. అనంతరం అతడు మాట్లాడుతూ.. మేరు కులస్తులను బీసీ డీ గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిమూల శంకర్, గంగాపురం దశరథ్, గోపాల్ రెడ్డి, పొల్కం వినయ్ రాజ్, మునగాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

– (అబిడ్స్, ఫిబ్రవరి 19)

కష్టాల్లో ఆదుకుంటే.. కన్నీళ్లే మిగిల్చాడు..

- మానవత్వానికే మచ్చ తెచ్చిన నిందితుడు
- జూబ్లీహిల్స్‌లో పదేళ్ల బాలుడి హత్య ఘటనలో నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19: అయ్యో పాపం.. అంటూ ఆదరించి అన్నం పెట్టారు.. ఖాళీగా తిరుగుతున్న కొడుకుకు డ్రైవింగ్ నేర్పించి బతుకుదెరువు చూపారు. కష్టాలు వస్తే మేమున్నామంటూ ఆదరించారు.. అయితే, పదేళ్లుగా తనను, తన కొడుకును ఆదరించిన కుటుంబానికి విషాదాన్ని మిగుల్చుతూ.. వారి కొడుకును కడతేర్చి మానవత్వానికే మచ్చ తెచ్చాడు ఆ కిరాతకుడు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గాభవానీ నగర్‌లో ఈ నెల 13న పదేండ్ల బాలుడు కార్తీక్ హత్య కేసులో నిందితుడు రమావత్ మన్యం నాయక్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల పరిధిలోని మునావత్ తండాకు చెందిన మునావత్ రమేశ్ డ్రైవర్. జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని దుర్గాభవానీనగర్ బస్తీలో ఉంటున్నాడు. అతడికి భార్య కవితతో పాటు ఇద్దరు పిల్లలున్నారు. చిన్న కొడుకు మునావత్ కార్తీక్ అలియాస్ పండు (10) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. కాగా, రమేశ్‌కు దూరపు బంధువైన రమావత్ మన్యం నాయక్ (53) గతంలో దుర్గాభవానీనగర్ బస్తీలో నివాసముండేవాడు. తొమ్మిదేండ్ల కిందట అతడి భార్య క్యాన్సర్‌తో మృతి చెందడంతో.. పదేళ్ల కొడుకు మల్లేశ్ నాయక్‌ను పక్కింట్లో ఉండే రమేశ్ నాయక్ చేర దీశాడు. అతడి బాగోగులు చూసుకుని కడుపునిండా అన్నం పెట్టేవారు. మన్యం నాయక్ మద్యానికి బానిసై కొడుకును పట్టించుకోలేదు. మల్లేశ్ నాయక్‌కు ఆటో డ్రైవింగ్ నేర్పించడంతో.. కొన్ని నెలలుగా

నిందితుడు రమావత్ మన్యం నాయక్

ఆటో నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. చెడు అలవాట్లకు లోనైన మన్యం నాయక్ తరచూ రమేశ్ నాయక్‌తో గొడవ పడుతుండటంతో పాటు నోటికి వచ్చినట్లు మాట్లాడున్నాడు. దీంతో గత కొన్ని నెలలుగా అతడితో మాట్లాడటం మానేశారు. కాగా, ఈ నెల 13న రాత్రి 9 గంటల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటున్న కార్తీక్‌కు మాయమాటలు చెప్పి.. తనతో పాటు తీసుకువెళ్లిన మన్యం నాయక్ సమీపంలోని పార్కులో అతడితో అనైతిక పద్ధతి ప్రవర్తించాడు. దీంతో గట్టిగా కేకలు పెట్టిన కార్తీక్ ముఖంపై గట్టిగా అదమడంతో పాటు బలంగా నాలాలోకి తోసేశాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడిని హత్య చేసిన అనంతరం పరారైన మన్యం నాయక్‌పై కార్తీక్ కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. నిందితుడు మన్యం నాయక్ టవల్, సీసీ పుటేజీతో పాటు ఇతర సాక్ష్యాలతో జూబ్లీహిల్స్ పోలీసులు కేసును ఛేదించారు. కాగా, కష్టంలో ఉన్న మన్యం నాయక్‌ను ఆదుకోవడంతో పాటు కొడుకుకు దారిచూపిస్తే తమకు కడుపుకోత మిగిల్చాడంటూ.. మృతుడు కార్తీక్ తల్లిదండ్రులు కన్నీళ్ల పర్యంతం అవుతున్నారు.

ఆర్థిక సాయం

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 19: అర్చక ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు దేవాదాయ శాఖ అర్చక, ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు కాండూరి కృష్ణమాచారి, పరాశరం రవీంద్రాచార్యులు పేర్కొన్నారు. ముషీరాబాద్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న కె.భార్గవ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ మేరకు సోమవారం అర్చకులు కె.భార్గవ్ సతీమణికి దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా రూ. మూడున్నర లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సహాయంలో గంగు భానుమూర్తి కుమారులు గంగు కృష్ణ చైతన్య రూ. రెండున్నర లక్షలు, దేవాదాయ శాఖ అర్చక, ఉద్యోగులు లక్ష రూపాయలు అందజేశారు. దేవాదాయ శాఖ వెల్ఫేర్ బోర్డు నుంచి సుమారు రూ. 5 లక్షల ఆర్థిక సహాయ చేయాలని వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి, చిలకమర్రి శ్రావణ్ కుమార్, కాండూరి కృష్ణమా చారి ఈ సందర్భంగా ఆ శాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణిని కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అధ్యక్షుడు బండారు జగపతి పాల్గొన్నారు.

ఇల్లుగుల్ల

వెంగళరావునగర్, ఫిబ్రవరి 19: యువతులు ఉద్యోగాలకు వెళ్లొచ్చేసరికి దొంగలు ఇల్లు గుల్ల చేశారు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన బ్యూటీషియన్ గీతా షిండే, స్వాతి ఉత్తమ్ నబోడే, అంజలి రాజేశ్ శర్మ, శీతల్ భీమ్ రాజ్.. ఈ నలుగురు యువతులు కలిసి రహ్మత్‌నగర్ ఫిష్ మార్కెట్ సమీపంలోని ఓ ఇంట్లో నివాసముంటున్నారు. ఆదివారం ఉదయం ఇంటికి తాళం వేసి.. బాత్రూమ్‌లో కీస్ దాచిన ఈ నలుగురు యువతులు ఉద్యోగాలకు వెళ్లారు. రాత్రి 8.30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చారు. ఇల్లంతా చిందరవందరగా ఉంది. వారి బ్యాగులు, వర్సులు, సూట్ కేసుల్లో దాచిన నగదు కనిపించలేదు. డబ్బంతా దొంగలు దోచుకుపోయినట్లు గ్రహించిన యువతులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆర్టీసీ బస్సు కిందపడి..

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19: ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు వెనుకచక్రాల కిందపడి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడకు చెందిన సాయికృష్ణ (26) నగరానికి వచ్చి.. గచ్చిబౌలి జనార్దన్‌రెడ్డి నగర్‌లోని సునీతారెడ్డి మెన్స్ పీజీ హాస్టల్‌లో ఉంటూ.. గచ్చిబౌలిలోని టెక్‌ఔట్స్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై గచ్చిబౌలి డీఎల్ఎఫ్ వైపు వెళ్తున్నాడు. రాయదుర్గం మెట్రోస్టేషన్ నుంచి డీఎల్ఎఫ్ వైపు వస్తున్న హెచ్‌సీయూ డిపాకు చెందిన ఆర్టీసీ మినీబస్సును ఒవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పింది. దీంతో సాయికృష్ణ బస్సు వెనుకచక్రాల కిందపడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి సోదరి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పుట్టా రాము హత్యకేసులో.. మరో ఏడుగురు అరెస్టు

- నిందితుల్లో ఇద్దరు రౌడీ షీటర్లు
- మణికంఠ, హిమాంబీ స్కెచ్‌తోనే హత్య చేసినట్లు వెల్లడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19: యూసుఫ్‌గూడ సమీపంలోని ఎల్ఎన్‌నగర్‌లో జరిగిన పుట్టా రాము హత్య కేసులో మరో ఏడుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ సమీపంలోని సింగోటం గ్రామానికి చెందిన పుట్టా రాము ముదిరాజ్ అలియాస్ సింగోటం రామన్న (36) ఈ నెల 7న ఎల్ఎన్‌నగర్‌లో నివాసముంటున్న హిమాంబీ అలియాస్ హసీనా ఇంట్లో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. షాపూర్ నగర్ సమీపంలోని రాంరెడ్డినగర్‌కు చెందిన మణికంఠ అలియాస్ మణి అనే జువ్వా నిర్వాహకుడు, బోరబండ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ మహ్మద్ జిలానీ పాషా, వినోద్, ఎల్ఎన్‌నగర్‌కు చెందిన వ్యభిచార గృహ నిర్వాహకురాలు హిమాంబీ అలియాస్ హసీనా, ఆమె కూతురు నసీమా కలిసి పుట్టా రాము హత్యకు ప్లాన్ వేసి, అత్యంత కిరాతంగా చంపినట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. హత్య జరిగిన మూడు రోజుల తర్వాత ప్రధాన నిందితుడు మణికంఠ, వినోద్, హిమాంబీ, నసీమాతో సహా 8 మంది నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కాగా, పరారీలో ఉన్న రౌడీషీటర్ జిలానీ పాషా, అతడి సోదరుడు మహ్మద్ ఫరూక్ (30), మహ్మద్ ఫిరోజ్ ఖాన్ (32), షేక్ యూనిస్(23), దుర్గం కమలాకర్ అలియాస్ లఖన్ (34), ముత్యాల గణపతి (29), బండారు గంగరాజు అలియాస్ టక్కరి రాజు (43) ను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు దస్తగిరి పరారీలో ఉండగా, అతడి కోసం గాలిస్తున్నారు. జిలానీ పాషాపై రెండు హత్య కేసులతో పాటు నాలుగు ఇతర కేసులు ఉన్నాయని పోలీసుల విచారణలో తేలగా.. మహ్మద్ ఫిరోజ్ ఖాన్ అసిఫ్‌నగర్‌లో రౌడీషీటర్‌గా ఉన్నాడని గుర్తించారు. జిలానీ సోదరుడు ఫరూక్‌పై నర్సాపూర్‌లో హత్య కేసు, షేక్ యూనిస్‌పై మాదాపూర్ పీఎస్‌లో డెకాయిటీ కేసు ఉన్నట్లు తెలిసింది. కాగా, దుర్గం కమలాకర్‌పై మేడ్చల్‌లో డ్రగ్స్ కేసు ఉన్నట్లు విచారణలో తేలింది. వీరంతా నర్సాపూర్ అడవుల్లో మణికంఠ నిర్వహించే జువ్వా (పేకాట)కు సహకరిస్తుండటంతో పాటు రోజువారీగా డబ్బులు సంపాదిస్తుంటారని, గతంలో జువ్వా ఆడించే పుట్టా రాము, మణికంఠకు మధ్య విభేదాలు రావడంతో పాటు ఎల్ఎన్‌నగర్‌లో నివాసముంటున్న వ్యభిచార గృహ నిర్వాహకురాలు హిమాంబీ, ఆమె కుమార్తెతో పుట్టా రాముకు ఉన్న విభేదాల కారణంగా హత్య జరిగినట్టు పోలీసుల విచారణలో తేలింది.

తెలియని వారి రిక్వెస్టులు యాక్సెప్ట్ చేయకండి

హైదరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ, కవిత

సిటీబ్యూరో, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): సోషల్ మీడియాలో తెలియని వారి ఫ్రెండ్స్ రిక్వెస్టును యాక్సెప్ట్ చేయవద్దని సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత హెచ్చరించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన గుర్తు తెలియని ఓ వ్యక్తి.. ఈ నెల 14న బాధితురాలికి 1300 డాలర్లు (సుమారు లక్ష రూపాయలు) పంపించాలని, లేదంటే నీ వ్యక్తిగత ఫొటోలు మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులతో పాటు ఆన్‌లైన్‌లో పోస్టు చేస్తానంటూ బెదిరించాడు. డబ్బులు ఇవ్వకపోతే ఫొటోలు వైరల్ చేస్తానంటూ హెచ్చరించాడు. బాధితురాలికి ఆమె ఫొటోలు అతడికి ఎలా చేరాయి.. తన గురించి అతడికి ఎలా తెలుసంటూ బాధపడుతూ సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు తన ఇన్‌స్టాగ్రామ్‌లో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఫ్రెండ్ రిక్వెస్ట్‌ను యాక్సెప్ట్ చేయడంతో సదరు వ్యక్తి బాధితురాలి ఖాతాలో నుంచి సమాచారాన్ని సేకరించి, వేధింపులకు గురిచేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్‌మీడియా ఖాతాల్లో తెలియని వ్యక్తులతో మాట్లాడటం, ఫ్రెండ్స్‌గా యాక్సెప్ట్ చేయడం మంచిది కాదని పోలీసులు సూచిస్తున్నారు. ఏదైనా మోసం జరిగితే.. వెంటనే సైబర్‌క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఫోన్ చేయాలని డీసీపీ సూచించారు.

సైబరాబాద్ సీపీని కలిసిన ఏస్కీ బృందం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏస్కీ) ప్రతినిధుల బృందం సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతిని కలిసింది. సోమవారం కమిషనరేట్‌లోని ఆయన కార్యాలయానికి వెళ్లిన ఏస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు సారథ్యంలో కలిశారు. ఈ సందర్భంగా ఏస్కీ వేదికగా జరిగే పలు ట్రైనింగ్ కార్యక్రమాల గురించి సీపీకి వివరించారు. వచ్చే నెలలో ఏస్కీ ఆధ్వర్యంలో జరిగే సైబర్ సెక్యూరిటీ, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ కంట్రోల్ ట్రైనింగ్ సెషన్స్‌కు ముఖ్య అతిథిగా సీపీ మహంతిని ఆహ్వానించారు. ఏస్కీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై ఇప్పటి వరకు 20కి పైగా ట్రైనింగ్ సెషన్స్ నిర్వహించామని, జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల నుంచి రోడ్డు, రవాణా, సైబర్ సెక్యూరిటీ, పోలీసులు, నిపుణులు హాజరవుతున్నారని డైరెక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు

కానిస్టేబుల్ అవయవదానం

ఖైరతాబాద్/మన్సూరాబాద్, ఫిబ్రవరి 19: నిత్యం ప్రజల రక్షణ కోసం ఆయన పనిచేశారు. విధి వక్రీకరించి మృత్యు రూపంలో కబలించగా, మరణించినా ముగ్గురికి జీవనదానం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లికి చెందిన మేకల శ్యామ్ సుందర్ (41) కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. గత నెల 27న శ్యామ్ సుందర్ ఇంట్లో ఉండగా.. ఒక్కసారిగా అపస్మారక స్థితిలో కింద పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించారు. 22 రోజుల పాటు ఐసీయూలో ఉంచి చికిత్స అందించినా ఫలితం లేదు. దీంతో ఈ నెల 18న బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరించారు. ఆయన శరీరం నుంచి కాలేయం, రెండు కండ్లను సేకరించారు. అవయవదానానికి ముందుకొచ్చిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను జీవన్‌దాన్ అభినందించింది.

ఎం.శ్యామ్ సుందర్ (ఫైల్)

ఫేక్ మెయిల్ చేసిన నిందితుడి అరెస్టు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 19: శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టుకు ఫేక్ ఈ మెయిల్స్ చేసిన నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాల్‌రాజ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బిహార్‌కు చెందిన వైభవ్ తివారీ బెంగళూరులో ఉంటూ.. 2020 వరకు అక్కడే ఐటీ ఉద్యోగం చేశాడు. అదే సమయంలో అతడి ఉద్యోగం పోయింది. ఆ తర్వాత అతడికి ఎక్కడా ఉద్యోగం రాకపోవడంతో మనోవేదనకు గురయ్యాడు. దీంతో పలువురికి తప్పుడు ఈ మెయిల్స్ పంపించాడు. ఈ నెల 15 తేదీన.. 'ఎయిర్‌పోర్టును హైజాక్ చేయడంతో పాటు హత్యలు చేయడానికి వస్తున్నారు.. ఎయిర్‌పోర్టు ఓపెన్ చేయకుండి'.. అంటూ ఈ మెయిల్స్ పంపించాడు. 18న మరోసారి అలాగే తప్పుడు ఈ మెయిల్ చేశాడు. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

నిందితుడు వైభవ్ తివారీ

THE ADVOCATES' MUTUALLY AIDED CO-OP SOCIETY LTD.
CITY CIVIL COURT PREMISES, DIWAN DEVDI, HYDERABAD

NOTICE FOR PUBLIC AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

A Public Auction of Gold Ornaments Pledged with The Advocates' Mutually Aided Co-op Society Ltd., Hyd. by the Gold Loan Borrowers of City Civil Courts, Hyderabad, Ranga Reddy and Nampally Courts, whose accounts have become overdue. The Auction will be held at Head Office, i.e. City Civil Court premises, Diwan Devdi, Hyderabad-500002 on 24-02-2024 (Saturday) at 10.30 a.m. onwards.

The defaulted borrowers are advised to close their accounts failing which, their Gold Ornaments pledged will be Auctioned and the Due Amount to the Society with Auction charges, Postal Charges will be realized as on the date of Auction without any further Notice/intimation.

The list of defaulted Gold Loan Borrowers is displayed on the Notice Board of the Branches concerned. Intending Bidders are advised to deposit a sum of Rs.50,000/- (Rupees fifty Thousand only) by way of Cash/D.D. in favour of "The Advocates' Mutually Aided Co-operative Society Ltd.," payable at Hyderabad as Earnest Money Deposit. (E.M.D.) on or before the commencement of the Auction. Successful Bidders have to deposit the entire amount of bid immediately on its acceptance by the Society.

The Society however, reserves its right to cancel the Auction or Delete any Account or Postpone in its absolute discretion, without assigning any reasons whatsoever.

Contact No. 040-24403612,
Cell No. :8897094272
Date of Publication 20/02/2024

Sd/-
POLICHETTI RAVI
SECRETARY

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

224th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **27.02.2024.** The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **20.02.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**
MALAKPET BRANCH: 787/25281, Mr Ibrahim Ali Khan, 16-8-52/1, Chanchalguda, Saidabad, Hyd. **HIMAYATHNAGAR BRANCH:** (1) 787/21290, Mr Raja Mohan Vuppala, F.No.101, Krishna Veer Habi Dowa Colony, Mayuri Nagar, Miyapur, Hyd. (2) 787/21345, Mrs Sanjana Thakur, F.No.404, St.No.12, Himayathnagar, Hyd. (3) 787/21349, Mrs Resham Kousalya, Ghandi Kuteer, Narayanaguda, Hyd. (4) 787/21352, Mr Singaraju Prabhakar, Sanjeevaiah Nagar, Golnaka, Hyd. (5) 787/21390, Mr Kothapally Satish Kumar, Bhagyanagar Colony, Lingojiguda, Saroornagar, Hyd. (6) 787/21399, Mr Syed Asker Hussain, Kali Khabar, Near MGBS, Jambagh, Hyd. (7) 787/21401, Mr T.Vijaya Kanth, H.No.1-2-56/74/A, Domalguda, Hyd. **MASAB TANK BRANCH:** (1) 787/25318, Mr Mohd Abdul Raheem, BJR Nagar DK Road, Ameerpet, Hyd. (2) 787/25339, Mr Shiva Kumar Mantri, St.No.10, Old Soap Factory, Chikkadapilly, Hyd. (3) 787/25359, Mr Mohd Showkath Ali, Sri Ram Nagar Colony, Banjara Hills, Rd.No.12, Hyd. (4) 787/25371, Mr Mohammed Muzaffar Qureshi, Hakeemshah Colony, Tolichowki, Hyd. (5) 787/25373, Mrs K.Vijaya Laxmi, H.No.10-1-639/2/B, Chintal Basti, Khairatabad, Hyd. (6) 787/25447, Ms Reshma Begum, 10-5-401, Syed Nagar, 1st Lancer, Asif Nagar, Hyd. **DILSUKHNAGAR BRANCH:** (1) 787/25536, K. Pradeep Kumar, 11-4-82, No. 204B, Saroornagar, Hyd. (2) 787/25621, P. Santosh Kumar, H.No. 22-103, Saraswathi Nagar Colony, DSNR, Hyd. **CHARMINAR BRANCH:** (1) 787/33264, Sameera Umme Hala, H.No. 22-3-381/5, MIR Chowk, Charminar, (2) 787/33275, Ruqia Parveez, H.No. 23-1-413/1, Jaffri Gali, Kotla Alijah, Hyd. (3) 787/33326, Habeeb Unnisa, H.No. 23-1-99/1 to 5, F.No. 601, Charminar. (4) 787/33328, Syed Abdul Sattar, H.No. 20-3-861/2, Dalmandi, Charminar. (5) 787/33374, Syed Naseer Ahmed, H.No. 18-7-198/A/279, Murad Mahal, Talab Katta. (6) 78733379, Mohammed Azam Ali, H.NO. 20-5-458, Shaker Gunj, Charminar. (7) 787/33425, Nisa Ambrin, H.NO. 10-3-291/B//A, Vijaya Nagar Colony, Hyd. (8) 787/33433, Seema Sultana, H.No. 18-1-376/14, Talakuntta, Chandrayangutta, Hyd. (9) 787/33436, Mohd Parvez Khan, H.NO. 19-2-21/23/55/A/4/1, Bashrath Nagar, Jahanuma. (10) 787/33445, Mohd Hafeez, H.No. 17-1-210/3/4/A, Near is Sadan, Santosh Nagar, (11) 787/33450, Syed Abdul sattar, H.No. 20-3-961/2, Dalmandi, Shahgunj, Charminar. (12) 787/33519, Kulsum Fatima, H.No. 17-3A-278, SRT Colony, Yakutpura, Charminar. **KAMALA NAGAR BRANCH:** (1) 787/32384, K. Sridhar Goud, H.No. 1-179, Sahebnagar, V. Puram, Hyd. (2) 787/32410, P. Vijaya, H.No. 6-4-438, P.No. 72, HIG, CBI Colony, V.Puram, Hyd. (3) 787/32470, Murali Mohan Bheemaraju, 5-4-1288/4, P.No. 185N, Sharadanagar, V.Puram. (4) 787/32473, B. Narendar Reddy, P.No. 33, Sharadanagar, Hyd. (5) 787/32757, PVSS G. Murthy, P.No. 496, Hariharapuram, SKD Nagar, V.Puram. (6) 787/32763, PVSS G. Murthy, P.No. 496, Hariharapuram, SKD Nagar, V.Puram. **JUBILEE HILLS BRANCH:** (1) 787/28853, Nazima Begum, 8-3-234/40, Yousufguda, Laxmi Narasimha Nagar, Hyd. (2) 787/28865, N. Sudhamayee, P.No. 1 & 2, H.NO. 1-62, Kavurihills, Jubileehills, Hyd. (3) 787/ 28867, Gunda Vijaya Lakshmi, P.No. 12, Rd No. 9, Jubileehills, Hyd. (4) 787/28926, Thakur Deepanjali, H.No. A/4, Journalists Colony, Jubilee Hills, Hyd. (5) 787/28993, K. Durga, 8-3-231/A/440 & 441, Srikrishna Nagar, Yousufguda, Hyd. (6) 787/29021, Chelluboina Vishak, 1-98/90/27/9, Sir Laxmi Hospital, Madhapur, Hyd. **HEAD OFFICE:** (1) 787/11916, Asma Fathima, 11-3-952, SPL/A Class, New Mallepally, Hyd. (2) 787/11917, Asma Fathima, 11-3-952, SPL/A Class, New Mallepally, Hyd. **MALKAJGIRI BRANCH:** 787/8602, Venkatesh Kulakarni, 2nd floor, 10-203, Venkateswara Nagar, Malajgiri. **GACHBOWLI BRANCH:** (1) 787/10330, Muravath Mahesh, H.NOP 1-60/13/2, Anjaiah Nagar, Gachibowli, Hyd. (2) 787/10334, Abhilash Musunuri, F.No. 102, Green Land Colony, Near Alim, Gachibowli, Hyd. (3) 787/10336, Parimi Yadagiri, Vajinepalle, Dondapadu, Nalgonda. (4) 787/10352, Kranthi Kumar Devarakonda, H.No. 2-119/1, Golf View Apts, Nanakramguda, Gachibowli, Hyd. (5) 787/10369, T. Prathibha, P.NO. 1519, Siddique Nagar, Gachibowli, Senilingampally, Hyd. (6) 787/10370, Aelakanti Venu, H.No. 2-31/A56, Shivaji Nagar, Lingampally, Hyd. (7) 787/10371, Madduri Mohan, H.No. 8-1-401/4-33, Vinobha Nagar, Phase-2, Shaikpet, Hyd. (8) 787/10380, M. Sushila Bai, H.No. 1-60/19/2/P, Anjaiah Nagar, D. Prasad Reddy, P.NO. 917, Siddiq Nagar, Gachibowli, Hyd. **ATTAPUR BRANCH:** 787/4813, Mohammed Sameer, 2-5-43/1/16, Chintalmet, Shivarampalli. **BHARATH NAGAR (MOTI NAGAR) BRANCH:** 787/8832, Jitendra Pratap Singh, 9-81/5, GF-002, PR Nagar, Mothinagar, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స